క్రీస్తు బోధనలు అనుసరణీయం

• అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు • చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు


సూరారంకాలనీ బెతస్త డివైన్ మినిస్ట్రీస్‌లో జరిగిన క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు


సూరారంకాలనీలోని బెతెస్త డివైన్ మినిస్ట్రీస్ చర్చిలో ఆశీర్విస్తున్న రేవరండ్ బొబ్బిలి దేవిడ్‌రాజు


మహదేవపురం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులుసూరారంకాలనీలోని బెతెస్త డివైన్ మినిస్ట్రీస్ చర్చిలో ఆశీర్విస్తున్న రేవరండ్ బొబ్బిలి దేవిడ్‌రాజు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఆయా చర్చిల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కొంపల్లి, నిజాంపేట్, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం, జీడిమెట్ల, గాజులరామారం, ఐడీపీఎల్ తదితర ప్రాంతాల్లో ఉన్న చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో జీసెస్‌పై భక్తిగీతాలు ఆలపించారు. సూరారం కాలనీలోని బెతెస్త డివైన్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ బొబ్బిలి దేవిడ్‌రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పెద్ద సంఖ్యలో స్థానిక క్రైస్తవులు పాల్గొనగా వారికి దేవిడ్‌రాజు ఆశీర్వచనాలు అందజేశారు.

– కుత్బుల్లాపూర్


కొంపల్లిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు జెమ్మి దేవేందర్


ప్రగతినగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న సుధీర్‌రెడ్డి


కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తాలో అన్నదానం చేస్తున్న మాజీ డీసీసీ అధ్యక్షుడు కె.ఎం.ప్రతాప్

ఎమ్మెల్సీకి ఆహ్వానం


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న స్వాములు

కుత్బుల్లాపూర్: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసి పలు శుభకార్యాలు, కార్యక్రమాలకు రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

రేపు దేవాలయ వార్షికోత్సవం


సత్యనారాయణస్వామి, అమ్మవార్లు

కుత్బుల్లాపూర్: గాజులరామారం వెంకటాద్రిహిల్స్‌లోని శ్రీసత్యనారాయణస్వామి లక్ష్మి దేవస్థానం 27వ వార్షికోత్సవాన్ని ఈనెల 27 నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఉదయం 10.30 గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతం, మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

కేలండర్ ఆవిష్కరణ

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట సోమయ్యనగర్‌కు చెందిన వీరశైవ లింగాయత్ సమాజ్ నూతన సంవత్సర కేలండర్‌ను సోమవారం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్ ఆవిష్కరించారు. జగద్గిరిగుట్ట వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ అధ్యక్షుడు శంకర్, సలహాదారుడు బోడపల్లి వీర్ శెట్టి, అధ్యక్షుడు కోనాపురం మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి వీరేశం, ఉపాధ్యక్షుడు బసవరాజు, కోశాధికారి విజయ్ కుమార్, కమిటీ సభ్యులు కరిచర్ల రాచన్న, రాములు, శాంతయ్య, మల్లేష్, శేఖర్, అమర్ గంప సంగమేశ్వర్, ఉల్లిగడ్డ సంగప్ప, అతిమాల వీరేశం, మడప్ప, పట్లోళ్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయోధ్య రామయ్య అక్షితల శోభాయాత్ర


మేళా తాళాల మధ్య కొనసాగిన శ్రీరామ స్పర్శ అక్షింతల శోభాయాత్రలో పాలొన్న భక్తులు

కుత్బుల్లాపూర్: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీరామ స్పర్శ అక్షితల శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. చింతల్ బస్టాండ్ సమీపంలోని ఆర్ఎస్‌సీ ఆస్పత్రి నుండి ప్రారంభమైన శోభాయాత్ర మానిక్యనగర్, ద్వారకా నగర్, చెరుకుపల్లి కాలనీ, బాల్ రెడ్డి నగర్, బాపు నగర్, ప్రసూననగర్, శ్రీనివాస నగర్, న్యూవివేకానంద నగర్, శివారెడ్డి నగర్ మీదుగా కొనసాగి చివరకు కుత్బుల్లాపూర్ వేణుగోపాలస్వామి టెంపుల్ వద్ద ముగిసింది. ఈ శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అక్షింతలను స్వీకరించారు. మేళాతాళాల మధ్య కొనసాగతిన శోభాయాత్రలో దారి పొడవునా భక్తులు చేసిన జై శ్రీరామ్ నామ స్మరణలతో ఆ ప్రాంతమంతా ఆధ్మాత్మిక సంతరించుకుంది.



ఇఫ్లూలో ఉద్యోగాలను భర్తీ చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: ద ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేస్ సెంట్రల్ యూనివర్సిటీ (ఇఫ్లూ) ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారులను కోరారు. ఖాళీగా ఉన్న నాన్‌టీచింగ్ 93 (బోధనేతర ఉద్యోగాలు) పోస్టులకు ఆరు నెలల క్రితం నోటిఫికేషన్లు జారీ కాగా వందలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇంత వరకు ఉద్యోగాల భర్తీకి రాత పరీక్ష, ఇంటర్వ్యూలు చేపట్టక పోవడంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలకు ఏర్పాట్లు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నట్లు వివిధ డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. బీఏ, బీకాం, బీఎ స్సీ, బీబీఎం తదితర రెగ్యులర్ డిగ్రీ కోర్సుల మొద టి సంవత్సరం విద్యార్థులకు జనవరి వరకు కొనసాగునునట్లు కంట్రోలర్ ప్రొ.రాములు తెలిపారు.

ఆరు గ్యారంటీ పథకాల అమలుపై దృష్టి

• 28 నుంచి వార్డుల వారీగా ప్రజాపాలనకు శ్రీకారం
• సమావేశాలు నిర్వహించిన దరఖాస్తులు స్వీకరించనున్న అధికారులు

కుత్బుల్లాపూర్: ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు వార్డుల వారీగా ప్రజాపాలనకు శ్రీకారం చుట్టనున్నారు. గ్రేటర్ పరిధిలో అంతర్భాగంగా ఉన్న కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో సమావేశాలు నిర్వహించి ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఒక్కో సర్కిల్‌కు ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా ప్రతి వార్డుకు నాలుగు టీంలను ఎంపిక చేసి ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6 గంటల వరకు షిఫ్ట్‌ల వారీగా దరఖాస్తులు స్వీకరించాలని గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులకు స్పష్టం చేశారు.

జంట సర్కిళ్లకు ప్రత్యేక అధికారులు...

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు డివిజన్లలో వార్డుల వారిగా దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమానికి ప్రత్యేక అధికారులను నియమిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు, సూపరింటెంట్ ఇంజినీరింగ్ (ఎలక్ట్రికల్) శ్రీనివాస్‌ను గాజులరామారం సర్కిల్ కు ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ ఇద్దరు అధికారులు జంట సర్కిల్ ప్రాంతాల్లో ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తు వివరాలతో పాటు ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి. వాటిని ఎక్కడ స్వీకరిస్తారు.? ఎంత మంది ప్రజలు ఈ దరఖాస్తులకు అర్హులు అన్న విషయంపై క్లారిటీ రానుంది. స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఇందులో భాగస్వాములు చేస్తారు.

6 గ్యారంటీలపై అందరి ఆశలు..

తొమ్మిది సంవత్సరాలుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఎటువంటి కొత్త రేషన్ కార్డులు అందకపోవడంతో వేలాది మంది దరఖాస్తు చేసుకున్న ఇప్పటి వరకు కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ సైతం చేపట్టడంతో మెజార్టీ జనం వీటిపై ఫోకస్ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే కార్డులు కలిగి ఉన్న వారు పేర్లు జత చేయడంతో పాటు తప్పులు ఏమైనా ఉంటే వాటిని సరి చేసుకునే అవకాశం కూడా కల్పించారు.

◆ బాలానగర్ డివిజన్ పరిధిలో మొత్తం 2,05,162 కార్డులు కలిగి ఉండగా 225 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అయితే ఆరు గ్యారంటీల్లో రూ.500కే సిలిండర్, ఉచితంగా మహిళలకు ఆర్టీసీల్లో బస్సు ప్రయాణం ఇతరత్రా అంశాలపై ఇప్పటికే ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వచ్చారు. గ్రేటర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై జంట సర్కిల్ ఉపకమిషనర్లు నాగమణి, మల్లయ్యలు సంబంధిత అధికారులతో సిబ్బందితో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేస్తున్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత


భగత్‌సింగ్‌నగర్‌లో సామూహిక గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

చింతల్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత అని ధర్మశాస్త్ర సేవా సమితి అధ్యక్షుడు భూనేటి రవీందర్‌రెడ్డి అన్నారు. శ్రీధర్మశాస్త్ర సేవ సమితి భగత్‌సింగ్‌నగర్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సామూహిక గణపతి హోమం నిర్వహించారు. వీరాంజనేయస్వామి దేవాలయం హరిహర క్షేత్రంలో నిర్వహించిన ఈ సామూహిక గణపతి హోమానికి దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అప్పన్నగారి భూపాల్‌రావు, సమితి సభ్యులు శ్రీపతి సుధాకర్, చైత్యాల నరేష్, శివ, చైత్యల సురేష్ , గోపి, దేవేందర్, భవాని తదితరులు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు


షాపూర్‌నగర్ జలమండలి కార్యాలయం సమీపంలో ఎయిర్‌వాల్వ్ నుంచి వృథాగా పోతున్న తాగునీరు

రంగారెడ్డినగర్: తాగునీటి పైపులైన్లలో నీటి సరఫరా నిర్విరామంగా ఎలాంటి ఆటంకం లేకుండా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎయిర్‌వాల్వ్‌ల నిర్వహణ గాలికొదిలేశారు. షాపూర్‌నగర్ జలమండలి కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎయిర్ వాల్వ్ కు లీకేజీ ఏర్పడి గత వారం రోజులుగా నీరు రోడ్డుపై పారుతోంది. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. అంతే కాకుండా ఎయిర్ వాల్వ్ చుట్టూ రక్షణగా ఇనుప కంచెను సైతం ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

ఘనంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి


మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కూన శ్రీశైలంగౌడ్


షాపూర్‌నగర్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కుత్బుల్లాపూర్: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. భారతరత్న, బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడు వాజ్‌పేయి జయంతిని సోమవారం గాజులరామారంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... రెండు సీట్లున్న బీజేపీని అధికారంలోకి తీసుకు వచ్చిన ఘనత వాజ్‌పేయికే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు లొంగకుండా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు.

◆ అటల్ జీ అందించిన స్ఫూర్తితో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి సీటును బీజేపీ కైవసం చేసుకోవాలన్నారు. మూడోసారి మోదీని ప్రధానిగా చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు రాజిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేకే శేఖర్ యాదవ్, సదానందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చండి శ్రీనివాస్, సెన్సార్ బోర్డు సభ్యురాలు సరితారావు, పార్లమెంట్ కోకన్వీనర్ డా. రాజు, జిల్లా నాయకులు బావిగడ్డ రవి, పత్తి రఘుపతి, గరిగే శేఖర్, అర్కల సుధా, సతీష్ సాగర్, శివాజీ రాజు, మోతె శ్రీనివాస్ యాదవ్, నల్ల జయశంకర్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల సతీష్, జనార్దన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, పరుష వేణు, కంది శ్రీరాములు, పులి బలరామ్, నాయకులు కుమ్మరి శంకర్, సుశాంత్ గౌడ్, ప్రసాద్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శం

జీడిమెట్ల: భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి అతి సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా ఎదిగిన ఆయన చరిత్ర అందరికీ ఆదర్శమని డా.ఎస్.మల్లారెడ్డి అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని షాపూర్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బక్కా శంకర్ రెడ్డి, బావిగడ్డ రవి, ఓబీసీ మోర్చా పత్తి రఘుపతి, డా.ఎంఆర్ఎస్ రాజు, లక్ష్మీపతి రాజు, భీమరాజు, చెంది శ్రీనివాస్, దుర్యోధన్‌రావు, కృష్ణమూర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సూరారంకాలనీ రామ్‌లీలా మైదానంలో...

సుభాష్‌నగర్: సూరారంకాలనీ రామ్‌లీలా మైదానంలో డివిజన్ అధ్యక్షుడు కంది శ్రీరాములు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వాజ్‌పేయి దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంగిడి మల్లేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి భీమ్‌రాజు, విఘ్నేష్, కుమారస్వామి, శిరీష, చక్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు భారత్ తీసిపోదని నిరూపించిన వ్యక్తి వాజ్‌పేయి

దుండిగల్: ప్రపంచ దేశాలకు భారతదేశం ఏ మాత్రం తీసిపోదని నిరూపించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని వాజ్‌పేయి అని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. ఆదివారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని దుండిగల్‌లోని బీజేపీ కార్యాలయం, గండిమైసమ్మ చౌరస్తాల్లో జరిగిన వేడుకల్లో మల్లారెడ్డి పాల్గొని వాజ్‌పేయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


రామ్‌లీలా మైదానంలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కంది శ్రీరాములు


గండిమైసమ్మ చౌరస్తాలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, నాయకులు

అసంపూర్తి పనులు.. ప్రాణాలకు పెనుముప్పు


గాంధీనగర్ రోడ్ నం.7లో డ్రెయిన్ నిర్మించి మూత ఏర్పాటు చేయకుండా వదిలేసిన దృశ్యం (సమీపంలో ఆడుకుంటున్న చిన్నారులు)

రంగారెడ్డినగర్: అసంపూర్తి అభివృద్ధి పనులు ప్రజలకు పెను ముప్పుగా పరిణమించే ప్రమాదం పొంచి ఉంది. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని పలు వీధుల్లో ఇటీవల భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టి పూర్తి చేశారు. అయితే రోడ్ నం.7లో మధ్య నుంచి డ్రెయిన్ నిర్మాణం చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్ పైకప్పు వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. దీంతో సమీపం ఇళ్ల వాసులు తమ పిల్లలు ఆడుకుంటూ ఎక్కడ డ్రెయిన్ గుంతలో పడి ప్రమాదాలబారిన పడతారేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో డ్రెయిన్ గుంతను గమనించక పలువురు అందులో పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధిలో వెనకడుగు వేసేది లేదు

సుభాష్‌నగర్: అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసేది లేదని.. ఎన్ని నిధులు ఖర్చైనా పనులు పూర్తి చేస్తామని సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. ఆదివారం శ్రీరామ్‌నగర్ కాలనీ ఈస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్‌ను కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కాలనీలోని రోడ్డు నెంబరు 2లో సీసీ రోడ్డు వేయాలని, రోడ్డు నెంబరు 2/ఏ లో వీధి దీపాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్, సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, శివసాయి బ్లాక్-ఏ రోడ్డు విద్యుత్ లైన్‌లు, వీధి దీపాలు మంజూరు చేయాలని కోరగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించారు. కాలనీ అడ్వైజర్లు నాగేశ్వర్, నాగరాజు, ప్రెసిడెంట్ సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రసూల్, సంయుక్త కార్యదర్శి బస్వరెడ్డి, వెంకటరామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.


సూరారం కార్పొరేటర్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేస్తున్న శ్రీరామ్‌నగర్ ఈస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

ప్రజారోగ్యం పట్టదా.?

• పరిశ్రమల నుంచి నిత్యం వెలువడుతున్న పొగలు
• ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిసర ప్రాంతవాసులు



జీడిమెట్ల: పరిశ్రమ నుంచి వెలువడే నల్లటి పొగల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జీడిమెట్ల డిపో వెనుక ఉన్న ఓ పరిశ్రమ నుంచి నిత్యం నల్లటి పొగలు వెలువడుతున్న పీసీబీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. జీడిమెట్ల ఫైర్‌స్టేషన్‌కు ఆనుకుని ఉన్న సదరు పరిశ్రమ నుంచి ప్రతినిత్యం నల్లటి పొగలు వెలువడుతుంటాయి. నల్లటి పొగల వలన పర్యావరణ కాలుష్యం తీవ్రంగా జరుగుతుందని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. చలికాలంలో మరి విపరీతంగా పొగలు వస్తుండటంతో వాతావరణం మరింత కాలుష్యం చెందుతుందని వారు అంటున్నారు.

కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోండి..

ప్రతినిత్యం కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిశ్రమల వలన ఇబ్బందులు తలెత్తకముందే అధికారులు కాలుష్య కారక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.